
www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 18 మార్చి 2023





పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి విజయం..!

చివరి వరకు పోటీ ఇచ్చిన పిడిఎఫ్ - వైసిపి సంబరాలు




డిక్లరేషన్ పత్రం అందుకుంటున్న చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

తూర్పు రాయలసీమ (ప్రకాశం - నెల్లూరు -చిత్తూరు) ఉపాధ్యాయ ఎంఎల్‌సిగా వైసిపి తరపున పోటీ చేసిన పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి విజయం సాధించారు. తొలి నుంచి పిడిఎఫ్ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డి గట్టి పోటీ ఇచ్చారు. స్వల్ప ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. శుక్రవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఎం. హరి నారాయణన్ ఆర్‌విఎస్ లా కాలేజీ కౌంటింగ్ ప్రక్రియ జరిగిన మూట్‌కోర్టు హాల్లో పర్వతరెడ్డి చంద్రశేఖ ర్‌రెడ్డికి డిక్లరేషన్‌ను అందజేశారు. 16న గురు వారం ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమై 17న తెల్లవారు జామున మూడు గంటల వరకూ కొనసాగింది. ఎలిమినేషన్ ఓటింగ్ ప్రక్రియతో తన సమీప అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డిపై 1043 ఓట్ల ఆదికత్యతో చంద్రశేఖర్‌రెడ్డి గెలు పొం దారు. ఎలిమి నేషన్ కౌంటింగ్ ప్రాధా న్యతా ప్రక్రియ విధానంతో మొత్తం 24, 291 ఓట్లకు చంద్రశేఖర్ రెడ్డి పర్వతరెడ్డికి 11,714 ఓట్లు, పొక్కిరెడ్డి బాబురెడ్డికి 10,671 ఓట్లు వచ్చాయి. 1906 ఓట్లు చెల్లని ఓట్లుగా నమోదయ్యాయి. టీచర్స్ ఎంఎల్‌సి ఎన్నికల పట్ల సాధారణ ప్రజలు పెదవి విరు స్తున్నారు. విద్యార్థులకు మంచి, చెడు చెప్పాల్సిన ఉపాధ్యాయులు ఇలా ఓట్లు అమ్ముకున్నారంటూ సోషల్ మీడియాలోనూ, బయట ప్రచారం సాగింది. చంద్రశేఖర్‌రెడ్డి విజయం పట్ల వైసిపి నేతలు సంబరాలు జరుపుకున్నారు. నెల్లూరు నగరంలో ఆయనకు భారీ స్వాగత ఏర్పాట్లు చేశారు.

పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి బయోడేటా

పేరు : పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి
తండ్రి పేరు : పర్వతరెడ్డి సుందర రామిరెడ్డి
తల్లిపేరు : సుజాతమ్మ
స్వగ్రామం : చిల్లకూరు మండలం, వల్లివేడు గ్రామం, తిరుపతి జిల్లా
ప్రస్తుతం : రాంజీనగర్ మూడో వీధి, చిల్డ్రన్స్ పార్కు దగ్గర, నెల్లూరు
పుట్టిన తేదీ : 26-06-1972
విద్యార్హతలు : ఎంఎస్‌సి (మ్యాథ్స్)



విద్యార్థి దశ : 1987లో నెల్లూరు డిసిఆర్ జెడ్‌పి హైస్కూల్లో పదో తరగతి, 1989-92లో సర్వోదయ కళాశాలలో ఇంటర్, డిగ్రీ, 1994లో తిరుపతి ఎస్‌వి యూనివర్సిటీ క్యాంపస్‌లో ఎంఎస్‌సి, ఎంబిఎ పూర్తి చేశారు.
ప్రస్తుతం : ఛైర్మన్, శ్రీ కష్ణ చైతన్య విద్యాసంస్థలు
సేవా కార్యక్రమాలు :తమ విద్యాసంస్థల్లో తక్కువ ఫీజుతో పేద విద్యా ర్థులకు విద్యను అందిస్తున్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్‌గా ఉన్నారు. కోవిడ్ సమయంలో విశేష సేవలను అందించారు. ఈ సేవలకు గుర్తింపుగా 2022, ఏప్రిల్‌లో అప్పటి రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ నుంచి బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డును అందుకున్నారు.

వైసిపికి తీవ్ర పరాభవం..!

తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో వైసిపికి తీవ్ర పరాభవం కనిపిస్తోంది. రాష్ట్రంలోని ప్రజలంతా తనతోనే ఉన్నారని, 175 స్థానాలు ఎందుకు రాకూడదని పదే పదే చెప్పే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఈ ఎన్నికలు గుణపాఠంగా చెబుతున్నారు. రాష్ట్రంలోని 108 నియోజకవర్గాల పరిధిలో జరిగిన ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు ముందంజులో ఉన్నారు. ఈ తీర్పు వైసిపి క్యాడర్‌ను షాక్‌కు గురిచేసింది. టీచర్స్ ఎంఎల్‌సి ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి పి.చంద్రశేఖర్‌రెడ్డి విజయం సాధించారు. చివరి వరకు పిడిఎఫ్ అభ్యర్థి పి. బాబురెడ్డి పోటీ ఇచ్చారు. డబ్బు ముందు ప్రజాస్వామ్యం ఓడిపోయిందని ప్రజాస్వామ్య వాదులు ఆవేదన వక్తం చేశారు. టీచర్స్ గెలిచినా గ్రాడ్యుయేట్ ఓటర్లు తీర్పునకు వైసిపి షాక్ ఇచ్చిందని టిడిపి అంటుంది. 2024 ఎన్నికలకు ఇవి సెమీ ఫైనల్‌గా భావిస్తున్నారు..

- వైసిపికి తీవ్ర పరాభవం..!
- గ్రాడ్యుయేట్ ఓటర్లు టిడిపి వైపు
- టీచర్స్ ఎంఎల్‌సిగా వైసిపి
- గట్టిపోటీ ఇచ్చిన పిడిఎఫ్ అభ్యర్థులు
- గ్రాడ్యుయేట్‌లో చెల్లని ఓట్లు 20 వేలు



కంచర్ల శ్రీకాంత్, టిడిపి గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి (ఆధిక్యతలో ఉన్నారు..)



పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి , వైసిపి ఉపాధ్యాయ ఎంఎల్‌సి (విజయం)

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపికి తూర్పురాయలసీమ గ్రాడ్యు యేట్ ఎన్నికల్లో ఓటర్లు భారీ షాక్ ఇచ్చారు. అతి విశ్వాసం పనికి రాదని చెబుతున్నారు. గత కొద్ది రోజులుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ ఎన్నికలను సీరియస్‌గా తీసుకున్నారు. 2024 ఎన్నికలకు ఇవి సెమీ ఫైనల్ అని అందరూ కలిసి పనిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎలాగైనా గెలిచి తీరాలని నేతలకు చెప్పారు. ప్రయివేటు టీచర్లకు ఓటు హక్కు కల్పించడం, గ్రాడ్యుయేట్ దొంగ ఓట్లు చేర్పించడం చేశారు. ఆరు నుంచి పదో తరగతి చదివిన వ్యక్తులు ఓట్లు వేశారు. గత ఎన్నికల్లో జిల్లాలోని ఇద్దరు ఎంపిలు, జెడ్‌పి ఛైర్మన్, మున్సిపల్, సర్పంచ్‌లు, ఎంఎల్‌ఎలు అన్ని స్థానాలు వైసిపికి గెలుచుకుంది. వైసిపికి బలమైన ఓటు బ్యాంక్ ఉన్న జిల్లా నెల్లూరు. ఇప్పుడు గ్రాడ్యుయేట్ ఓట్లు చూసిన తరువాత ఆపార్టీ నేతలు, కార్యకర్తలకు నోట మాట రావడం లేదు. 175 స్థానాలకు 175 ఎందుకు గెలవకూడదని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పదే పదే చెబుతున్నారు. ఇప్పుడు ఈ ఫలితాలు చూసిన తరువాత నోట మాట రావడం లేదు. 2024 ఎన్నికల్లో ఈ ప్రభావం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఒక్క గ్రాడ్యుయేట్ పరిస్థితి ఇలా ఉంటే, యువత, మహిళలు, సాధారణ జనంలో మార్పు వస్తుందని భావిస్తున్నారు. పెత్తందార్లు, పేదవాడికి పోటీ అని పదేపదే చెప్పిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఈ ఎన్నికల్లో కోట్ల రూపాయలు కుమ్మరించారు. టీచర్స్ ఎంఎల్‌సికి వైసిపి అభ్యర్థి రూ.15 కోట్లు ఖర్చుచేసినట్లు తెలుస్తోంది. ఒక్కో ఓటుకు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు పంపిణీ చేసినట్లు సమాచారం. సుమారు 18 వేల మందికి నగదు పంపిణీ చేసినట్లు చెబుతున్నారు. వైసిపికి కేవలం 10,757 తొలి ప్రాధాన్యత ఓట్లు వేశారు. పిడిఎఫ్ అభ్యర్థి ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా తొలి ప్రాధాన్యతలో 8858 ఓట్లు వేశారు. గ్రాడ్యుయేట్ అభ్యర్థి పి. శ్యామ్ ప్రసాద్‌రెడ్డి తన గెలుపు కోసం రూ.15 నుంచి రూ.20 కోట్లు ఖర్చు చేసినట్లు చెబుతున్నారు. పిడిఎఫ్ అభ్యర్థి ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు. ముఖ్యమంత్రి పేదవాడికి, పెత్తందార్లకు పోటీ అంటూ చెప్పడం ఏమిటని జనం ప్రశ్నిస్తున్నారు. తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో 22 మంది పోటీ పడ్డారు. మొత్తం పోలైన ఓట్లు 2,69,339 వచ్చాయి. అందులో సుమారు 20,979 ఓట్లు చెల్లలేదు, 2,48,360 ఓట్లు చెల్లుబాటు అయ్యాయి. విజేతకు 1,24,514 ఓట్లు అవసరమయ్యాయి. ఈ లెక్కన శుక్రవారం సాయంత్రానికి ఉన్న సమాచారం మేరకు టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ చౌదరి, 1,12,514 ఓట్లు వచ్చాయి. వైసిపి అభ్యర్థి పి.శ్యామ్ ప్రసాద్‌రెడ్డికి 85,252 ఓట్లు వచ్చాయి. పిడిఎఫ్ అభ్యర్థి మీగడ వెంకటే శ్వరరెడ్డికి 38,001 ఓట్లు వచ్చాయి. బిజెపి అభ్యర్థి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డికి 6341 ఓట్లు వచ్చాయి. టిడిపి అభ్యర్థి శ్రీకాంత్ విజయం దాదాపు ఖరారైంది. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు జరుగుతున్నాయి. టీచర్స్ ఎంఎల్‌సికి సంబంధించి శుక్రవారం ఉదయం వరకు జరిగింది. పిడిఎఫ్ అభ్యర్థి పి.బాబురెడ్డిపై వైసిపి అభ్యర్థి పి. చంద్రశేఖర్‌రెడ్డి 1043 ఓట్లు మెజార్టీతో విజయం సాధించారు. మొత్తం 24,291 ఓట్లు గాను వైసిపి అభ్యర్థి 11,714 ఓట్లు, పిడిఎఫ్ అభ్యర్థి పి.బాబురెడ్డికి 10,671ఓట్లు, 1906 ఓట్లు చెల్లలేదు. టీచర్స్ ఎం ఎల్‌సి గెలుపుతో వైసిపి సంబరాలు చేసుకుంది. గ్రాడ్యుయేట్ విజయంతో టిడిపి సంబరాలు చేసుకుంది.



విజయోత్సవంలో టిడిపి నేతలు, కార్యకర్తలు



సమీక్షిస్తున్న కమిషనర్ హరిత

టిడ్కో గృహ లబ్ధిదారులకు
ప్రత్యామ్నాయ రుణ సౌకర్యం

ప్రజాశక్తి-నెల్లూరు :ఎపి టిడ్కో గృహాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిమిత్తం బ్యాంకులనుంచి రుణాలు మంజూరుకాని లబ్ధిదారులకు ప్రత్యామ్నాయ రుణ సౌకర్యాలను కల్పించాలని హౌసింగ్ విభాగం అధికారులను నగర పాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశించారు. శుక్రవారం కార్పొరేషన్ లోని కమిషనర్ ఛాంబర్‌లో హౌసింగ్ విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ టిడ్కో గృహాల్లో ప్లాటు మంజూరైనప్పటికీ, స్వాధీనం పొందని లబ్ధిదారులను 'అయిష్టత చూపుతున్న లబ్ధిదారులు" కేటగిరీగా పరిగణించి, నోటీసులు జారీ చేయాలన్నారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టి.పి.ఆర్.ఒ ప్రసాద్, మెప్మా పి.డి, టిడ్కో డి.ఈ.ఈ, సి.ఎమ్.ఎమ్, డి.సిఒలు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో తొలిమెట్టుగా ఎంఎల్‌సి ఫలితాలు

టిడిపి నేత సోమిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

గాడితప్పిన రాష్ట్రాన్ని కాపాడటం చంద్రబాబునాయుడుతోనే సాధ్యమనే నిర్ణయానికి ప్రజలు వచ్చేశారని టిడిపి సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఉత్తరాంధ్ర, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తిరుగులేని విజయం సాధిస్తోందని, తూర్పు రాయలసీమలో కంచర్ల శ్రీకాంత్ భారీ మెజార్టీతో గెలుపొందడం దాదాపు ఖాయమైపోయిందన్నారు. ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లాల్లో టిడిపి శ్రేణులు పడిన కష్టానికి తగిన ఫలితం లభించిందన్నారు. వైసిపి నాయకులు ఎన్ని డ్రామాలు వేసినా ఉత్తరాంధ్ర ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారన్నారు. చివరకు సిఎం జగన్ రెడ్డి సొంత జిల్లా కడప ఉన్న పశ్చిమ రాయలసీమ నియోజకవర్గంలో పోటీ నువ్వా నేనా అన్నట్టుగా సాగుతోందని, అక్కడ విజయం చివరికి టీడీపీదేనన్నారు. రాష్ట్రంలోని 108 నియోజ కవర్గాల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు ఇది..ఈ ఫలితాలు వచ్చే ఎన్నికల్లో టీడీపీ ఘన విజయానికి తొలిమెట్టు అన్నారు. వైసీపీ సాగిస్తున్న అరాచక పాలనకు చెంపపెట్టుగా 60 శాతానికి పైగా నియోజ కవర్గాల్లోని విద్యావంతులు తమ తీర్పును స్పష్టంగా ఇచ్చారన్నారు. అగమ్య గోచరంగా మారిన రాష్ట్ర భవిష్యత్తును కాపాడటం నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమనే నిర్ణయానికి ప్రజలు వచ్చారనే విషయం ఈ ఫలితాలతో స్పష్టమవుతోందన్నారు.తెలుగుదేశం పార్టీ విజయం కోసం శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు, అనంతపురం నుంచి కర్నూలు వరకు అంకితభావంతో కష్టపడిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు శుభాబివందనాలను తెలిపారు.



సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

'భూహక్కు - భూ రక్ష' అమలు పరిశీలన

ప్రజాశక్తి -ఉలవపాడు :మండలంలోని మన్నేటికోటలో జరుగుతున్న 'వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు' భురక్ష కార్యక్రమం అమలును కందుకూరు డిఐపిఒ కష్ణ మోహన్, ఎంపిడిఓ చెంచమ శుక్రవారం పరిశీలించారు. మన్నేటికోట గ్రామాన్ని సందర్శించి, సూచనలు, త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలిచ్చారు. పంచాయతీ కార్యదర్శి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

గుడ్లూరులో చిరుజల్లులు

ప్రజాశక్తి -గుడ్లూరు :బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి కారణంగా గుడ్లూరులో శుక్రవారం నుంచి వర్షం పడటంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ వర్షం వల్ల పత్తి పైరుకు, మామిడి పిందెలకి మేలు జరుగుతుందని రైతులు తెలిపారు. వర్షం ఎక్కువ శాతం కురిస్తే పంటలు నష్టపోయే ప్రమాదం ఉన్నదని రైతులు అన్నారు.

రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు
కరేడు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి -ఉలవపాడు : మండలంలోని కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థునులు రాష్ట్ర స్థాయి జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆవుల శ్రీనివాసరావు తెలిపారు. ఈనెల 17వ తేదీ నుంచి నెల్లూరు జిల్లా కావలిలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పోకూరి శ్రీజ, చౌటూరి అమత, పోలమ్మ ఉమ్మడి ప్రకాశం జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఓగు బోయిన శ్రీనివాసులు చెప్పారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బొడ్డు శ్రీధర్ రెడ్డి ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

ప్రవీణ్‌కుమార్ అరెస్టు అన్యాయం : బిఎస్‌పి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్టు అక్రమమని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జానకి ప్రసాద్ పేర్కొన్నారు. ప్రవీణ్ కుమార్ అరెస్ట్‌ను శుక్రవారం ఇక్కడ జరిగిన సమావేశంలో ఖండించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రశ్నా పత్రాలు లీకేజ్ అవడంటో విద్యార్థులు భవిష్యత్తు అంధకారంలో పడిందన్నారు. టిఎస్పీఎస్సి పరీక్షలు రద్దు చేయాలని తిరిగి పరీక్షలు నిర్వహించాలని పోరాటం చేస్తున్న ప్రవీణ్ కుమార్ అరెస్టు చేయడాన్ని తమ పార్టీ ఎపి రాష్ట్ర శాఖ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. బహుజన సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు పుష్పాంజలి, జిల్లా ఇన్చార్జి పాలెపు మస్తానయ్య, బి. శ్రీరామ్, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ కె.అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ ఘని, జిల్లా కోశాధికారి మర్రి రామచంద్రయ్య పాల్గొన్నారు.

గీత కార్మికుల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : గౌడ్‌ల సంక్షేమమే జై గౌడ్ సేన ప్రధాన ద్యేయమని ఆ సంస్థ జిల్లా అధ్యక్షులు మన్నెం రాము గౌడ్ పేర్కొన్నారు. కల్లు గీస్తూ ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి పడి గాయపడ్డ కైతేపల్లి శ్రీనివాసులు అనే గీత కార్మికునికి జై గౌడ్ సేన సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా రాము గౌడ్ మాట్లాడుతూ జై గౌడ సేన సంఘం అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కషి చేస్తానని తెలిపారు. అనంతరం ప్రమాదంలో గాయపడిన కల్లుగీత కార్మికుడు శ్రీనివాసులు మారుబోయిన మస్తాన్ గౌడ్ , ఎం మధు గౌడ్ చేతులతో కలసి రూ. 10,000 సాయం అందజేశారు. జై గౌడ్ సేన ప్రతినిధులు పాల్గొన్నారు.

పోటాపోటీగా సంబరాలు

ప్రజాశక్తి-నెల్లూరు :తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో వైసిపి బలపరిచిన అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, పట్టభద్రుల ఎంఎల్‌సి స్థానానికి పోటీ చేసి విజయానికి కూత వేటు దూరంలో కంచర్ల శ్రీకాంత్ చౌదరి ఉండటంతో రెండు రాజకీయ పార్టీ శ్రేణులు పోటాపోటీగా నగరంలో సంబరాలు నిర్వహించారు. ఉపాధ్యాయ ఎంఎల్‌సిగా పి.చంద్రశేఖర్‌రెడ్డి విజయం సాధించి నగరానికి చేరుకోవడంతో ఆయన అభిమానులు గజమాలలతో అభినందనలు తెలిపారు. తూర్పు,పశ్చిమ, ఉత్తరాంధ్ర, రాయలసీమ పట్టబధ్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు మెజార్టీ సాధించడంతో ఆ పార్టీ శ్రేణులు నగరంలో టిడిపి జిల్లా కార్యాలయం ఎదుట బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి అబ్దుల్ అజీజ్, నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి , రాష్ట్ర కార్యదర్శి జెన్నీ రమణయ్య, తాళ్లపాక అనురాధ, భూ లక్ష్మి ఉన్నారు.

ఆగని 'మట్టి' దందా

మామూళ్ల మత్తులో అధికారులు - వ్యాపారుల ఇష్టారాజ్యం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

అక్రమంగా 'మట్టి' తరలిపోతోంది. ఈ దందా ఆగడం లేదు. ఇరిగేషన్ శాఖ అధికారులు సైతం మామూళ్ల మత్తులో జోగుతున్నారు. వ్యాపారుల ఇష్టారాజ్యమైంది. ఇదీ మండలంలోని అంకభూపాలపురం చెరువులోని మట్టి తరలింపు వ్యవహారం. చెరువులో మట్టిని సమీప గ్రామాల్లోని ఇటుక బట్టీల వ్యాపారులు భారీగా తరలిస్తున్నారు. తరలించిన మట్టిని అంకభూపాలపురం, గరుకుపాలెం, చుండి తదితర గ్రామాల సమీపంలో నిల్వ చేస్తున్నారు. మట్టి తరలింపు రాత్రివేళల్లో జరుగుతోంది. దీనిపై అధికారులు సైతం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. చెరువులో మట్టిని తరలిస్తున్నా పంచాయతి పాలకులు మిన్నకుంటున్నారు. గతంలో మట్టిని తరలించేందుకు ఇరిగేషన్ శాఖ అధికారులు అనుమతులు మంజూరు చేసేవారు. ప్రస్తుతం ఎలాంటి అనుమతి ఇవ్వడం లేదని చెబుతున్నారు. అనుమతికి మించి మట్టిని ప్రొక్లయినర్లు ఏర్పాటు చేసుకొని ట్రాక్టర్లతో తరలించుకుపోయే వారు ఇటుక వ్యాపారులు. ఈ క్రమంలో గతంలో ఇదే విషయాన్ని మీడియా అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, పత్రికలలో కథనాలు రావడంతో ఆ సమయంలో అధికారులు స్పందించారు. మట్టి తరలించేవారిపై కేసులు పెట్టారు. ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి వద్దకు సైతం పంచాయతి వెళ్లింది. ఆ తరువాత షరా మామూలైంది.

' నిఘా' వ్యవస్థ వైఫల్యం...

మట్టి అక్రమంగా తరలిపోతూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. ఇక్కడ శాఖల మధ్య సమన్వయ లోపం ఉంది. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాల్సిన ఉద్యోగులు మిన్నకుండటం పట్ల ప్రజల నుంచి తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో సచివాలయంలో పది మందికిపైగా ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. ప్రజలకు అవసరమైన సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సి ఉన్నా ఆ దిశగా వారి చర్యలు శూన్యమనే చెప్పాలి. ఉదయం నుంచి సాయంత్రం వరకు విధులు నిర్వహించడం, తిరిగి పట్టణాలకు వెళ్తున్నారు. గ్రామాల్లో ఎవరూ నివాసం ఉండటం లేదు.

వీర్రవీగుతున్న వ్యాపారులు

మట్టి తరలించుకుపోతున్న వ్యాపారులు తమకు అధికారులతో పాటు, అధికార పార్టీనాయకుల అండదండలు ఉన్నాయని బహిరంగంగానే చెబుతున్నారు. తమను అడ్డుకునే వారు లేరంటూ విర్రవీగుతున్నారు. మామూళ్లు చెల్లించి మట్టిని తోలు తరలిస్తున్నారని, ఇక తమకు అడ్డులేదని భావిస్తున్నారు. ఇప్పటికై నా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించాల్సిన అవసరముంది. మట్టి తరలింపును అడ్డుకోవాలి. ఇప్పటికే తరలించిన మట్టికి సంబంధించి ప్రభుత్వానికి నగదు చెల్లించేలా వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయమై ఇరిగేషన్ ఎఇ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా, మట్టి తరలింపునకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదన్నారు. తమ దృష్టికి రావడంతో నిఘా పెట్టినట్లు వివరించారు. డబ్బులు తీసుకోలేదని చెప్పారు. ఎస్ఐ సుదర్శన్ మాట్లాడుతూ సదరు శాఖ అధికారులు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమన్నారు.



చెరువులో మట్టిని తీసిన దృశ్యం



పెద్దమ్మపాలెంలో మట్టిని నిల్వచేసిన దృశ్యం

ఎంఎల్‌సి ఎన్నికల్లో 'కంచర్ల' ముందంజ

జిల్లాలో టిడిపి కార్యకర్తల ఆనందోత్సవాలు

ప్రజాశక్తి -కందుకూరు

పట్టణానికి చెందిన కంచర్ల శ్రీకాంత్ గ్రాడ్యుయేషన్ ఎంఎల్‌సి ఎన్నికల్లో ముందు వరుసలో ఉండటంతో శ్రేణుల్లో ఆనందోత్సవాలు నెల కొన్నాయి. కందుకూరు పట్టణానికి చెందిన ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ అధినేత కంచర్ల రామయ్య కుమారుడు శ్రీకాంత్ టిడిపి అభ్యర్థిగా తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సిగా రంగంలోకి దిగి విజయం సాధించే దిశగా కొనసాగడంతో కందుకూరుకు చెందిన ప్రజలు ఆనందోత్సవాలు వ్యక్తం చేస్తున్నారు. భారీ ఆధిక్యత దిశగా ఆయన అన్ని రౌండ్లలో కొనసాగడం విశేషం. వైసిపి అభ్యర్థి శ్యాం ప్రసాద్ రెడ్డి పై దాదాపు 20 వేలకు పైగా ఓట్లు మెజార్టీతో కొనసాగుతున్నారు. కందుకూరుకు స్థానికుడు కావడంతో ప్రజలు శ్రీకాంత్ గెలుపు విషయంపై ఆసక్తిగా ఎదురు చూశారు. వారి ఆశలకు అనుగుణంగానే ఆయన విజయ దుందుభి కొన సాగించడం పట్ల అభినందనలు తెలుపుతున్నారు.

-గుడ్లూరు :తూర్పు రాయలసీమ పట్టభద్రుల టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ ఎంఎల్‌సి ఎన్నికల ఫలితాల్లో ముందంజలో ఉన్న నేపథ్యంలో గుడ్లూరులో టిడిపి కార్యకర్తలు సంబ రాలు నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంచారు. బస్టాండ్ సెంటర్ కి మండల నలుచెరుగుల నుంచి టిడిపి కార్యకర్తలు చేరుకోవడంతో సందడి నెలకొంది. మండల నాయకులు పువ్వాడ వేణుగోపాల్, మేకపోతుల రాఘవులు, మద్దసాని కష్ణ,ఉమ్మడపూలు కోటేశ్వరరావు, వేణు, చల్ల వీర రాఘవులు, జొన్నలగడ్డ రవణమ్మ ఉన్నారు.

రాపూరు : ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ అత్యధిక మెజార్టీతో ముందంజలో ఉండటంతో స్థానిక టిడిపి నాయకులు సంబరాలు చేసు కుంటున్నారు. టిడిపి మండల అధ్యక్షులు దందోలు వెంకటేశ్వర్లు రెడ్డి ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ నుండి ఆర్‌టిసి వరకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. రాపూర్ మండల అధ్యక్షులు దండోలు వెంకటేశ్వర్ రెడ్డి , టిడిపి అధికార ప్రతినిధి నువ్వుల శివరామకష్ణ మాజీ సర్పంచ్ పచ్చిగళ్ళ రత్నం మండల మహిళా అధ్యక్షురాలు రమణమ్మ తెగ చర్ల పంచాయతీ అధ్యక్షులు సాంబశివరెడ్డి ఉన్నారు.

తోటపల్లిగూడూరు :అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ విజయపథంలో దూసుకపోవడాన్ని పురస్కరించుకుని ఇస్కపాలెంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం సాయంత్రం విజయోత్సవం జరుపుకున్నారు. సర్పంచ్ ఇంగిలేల వెంకట చైతన్య కుమార్ ఆధ్వర్యంలో బ్యాండు మేళాలు, తప్పెట్లు, బాణాసంచా వేడుకలతో అంగరంగ వైభవంగా విజయోత్సవ ర్యాలీ సాగింది. ర్యాలీలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు.



వెంకటాచలంలో...

పొదలకూరు : ప్రభుత్వంపై ప్రజల్లో పూర్తిస్థాయి తిరుగుబాటు మొదలైందని, ఎంఎల్‌సి ఎన్నికల ఫలితాలపై ఇందుకు నిదర్శనమని టిడిపి మండలాధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు పేర్కొన్నారు. టిడిపి ఎంఎల్‌సి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ విజయపథంలో ఉన్న నేపథ్యంలో శుక్రవారం పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. సంబరాలు చేసుకున్నారు. సంగం రోడ్డు కూడలి వద్ద టపా సులు, బాణాసంచా కాల్చుతూ పంచాయతీ బస్టాండు వరకు ర్యాలీ నిర్వహిం చారు. టిడిపి నాయకులు నాయకులు కోవూరు.బక్కయ్య నాయుడు, కోడూరు. భాస్కర్ రెడ్డి, బోగోలు.భాస్కర్ రెడ్డి ఉన్నారు.

వెంకటాచలం : టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ విజయపథంలో ఉండటంతో టిడిపి శ్రేణులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకొని భారీగా బాణాసంచా కాల్చి కేక్ కట్ చేశారు. మండల అధ్యక్షుడు ఉమ్మడి రాజా యాదవ్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత' అవార్డుకు
దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-నెల్లూరు :మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న వివిధ విభాగాల పోటీల్లో గెలుపొందిన మహిళలనుంచి "ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత - 2023" అవార్డులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కార్పొరేషన్ కమిషనర్ హరిత శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. పారిశుధ్యం, ఘన పదార్థాల నిర్వహణ విభాగంలో వ్యక్తిగత, స్వయం సహాయక, చిన్న తరహా, సామాజిక మరుగుదొడ్ల నిర్వహణ, సెప్టిక్ ట్యాంకుల శుభ్రత, వ్యర్థాల శుద్ధీకరణ, చెత్త సేకరణ, చెత్తతో కళాకతుల తయారీ, తడి చెత్త వినియోగం వంటి అంశాలపై కృషఙ చేస్తున్న మహిళలు ఇందుకు అర్హులని కమిషనర్ వెల్లడించారు. వివరాలకు 96766 93707, 95427 99072 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

వడ్డీ మాఫీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-నెల్లూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జిఒ నెం. 34 ద్వారా రాష్ట్రంలో అన్ని నగరపాలక, పురపాలక సంఘాలలో ఆస్తి, ఖాళీ స్థలం పన్నులపై ఈ ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న బకాయిలపై విధించిన వడ్డీని వన్ టైమ్ మెజర్ మాఫీ చేయనున్నట్లు కమిషనర్ హరిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పన్ను చెల్లించాల్సిన చెల్లింపుదారులు బకాయి ఉన్న మొత్తాన్ని ఈ ఆర్థిక సంవత్సరంతో సహా ఒకేసారి 31వ తేదిలోగా చెల్లించే సందర్భంలో ఈ వడ్డీ మినహాయింపు వర్తి స్తుందన్నారు. నగర పాలక సంస్థ పరిధిలోని ఆస్తి పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, వడ్డీ మినహాయింపు లబ్ధిని పొందాలని సూచించారు.

వాయు కాలుష్య నియంత్రణకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు : కార్పొరేషన్ కార్యాలయంలోని కమిషనర్ హరిత ఛాంబర్‌లో శుక్రవారం నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం (ఎన్‌సిఎపి) లో భాగంగా సంబంధిత శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో వాయు కాలుష్యం తగ్గించేందుకు చేపట్టవలసిన విధివిధానాలపై కమిషనర్ సమీక్షించారు. వాయు కాలుష్యం తగ్గించేందుకు అవసరమైన ప్రతిపాదనలను ఎన్‌సిఎపి నిధులతో చేపట్టుట గురించి సమీక్షించారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ డి.ఎస్.పి, ఈ.ఈ పొల్యూషన్ అండ్ కంట్రోల్ బోర్డు, సంపత్ కుమార్ ఎస్.ఈ, సంజయ్ ఈ.ఈ, సురేష్ డి.ఈ, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు.

విద్యార్థులు స్వాగతం

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని శ్రీ కృష్ణ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఉపాధ్యాయ ఎంఎల్‌సిగా విజయం సాధించి నగరానికి విచ్చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలల అధ్యాపకులు తమ డైరెక్టర్‌కు స్వాగతం పలికి గుర్తింపు పొందేందుకు విద్యార్థులను గంటల కొద్ది రోడ్లపై నిలుచునబెట్టారు. శుక్రవారం సాయంత్రం 5.50 గంటల నుంచి 7 గంటల వరకు ఇంటర్ చదువుతున్న విద్యార్థులను రోడ్డుపై నిలబెట్టడం పలు విమర్శలకు దారి తీసింది.

చిన్నారావుపై దాడి హేయం

ప్రజాశక్తి-నెల్లూరు

కాకినాడ సహాయ మోటార్ వాహనాల తనిఖీ అధికారి చిన్నారావ్ తనిఖీలో భాగంగా త్రై మాసిక పన్ను గురించి వాహన యజమానితో జరిగిన వాగ్వివాదం లో సదరు యజమాని అధికారిపై కొడవలితో విచక్షణారహితంగా దాడి పాల్పడటం అమానుషమని ఉపరవాణా కమిషనర్ శ్రీ చందర్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని ఆర్‌టిఎ కార్యాలయం ఆవరణంలో రవాణా శాఖ సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ప్రాంతీయ రవాణా శాఖ అధికారి ఇన్చార్జి కొర్రపాటి మురళీమోహన్ , మోటార్ వాహన తనిఖీ అధికారులు బాలమురళీకష్ణ, షేక్ బాబు, కార్తీక్ పవన్, సహాయమోటార్ వాహన తనిఖీ అధికారులు పూర్ణచంద్రరావు, రఘువర్ధన్ రెడ్డి, స్వప్నిల్ రెడ్డి పరిపాలన అధికారులు కిషోర్ కుమార్ మరియు వంశీకష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

'పర్వతరెడ్డి' విజయంపై హర్షం

ప్రజాశక్తి-నెల్లూరు

తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎంఎల్‌సిగా వైసిపి బలపరిచిన అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి విజయం సాధించారు. తన సమీప పిడిఎఫ్ అభ్యర్థిపై పి.బాబురెడ్డిపై 1043 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. దీంతో ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిత్తూరులోని ఆర్‌విఎస్ లా కళాశాలలో ఉపాధ్యాయ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు గురువారం ప్రారంభించగా శుక్రవారం వరకు ఓట్ల లెక్కించు ప్రక్రియ కొనసాగింది. చివర రౌండ్ వరకు ఉత్కంఠ నడుమన ఓట్ల లెక్కింపు సాగింది. వైసిపి అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి 1043 ఓట్ల మెజార్టీతో విజయం సాధించినట్లు అధికారులు ధవీకరించారు. చిత్తూరు కలెక్టర్ ఎం. హరినారాయణ డిక్లరేషన్ అందజేశారు.

19న ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కావలి : కావలి గుండెమడుగుల దేవదానం మెమోరియల్ హాస్పిటల్ (ఆర్టీసి బస్టాండ్ దగ్గర)లో ప్రజావైద్యులు డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు ఆధ్వర్యంలో 19న ఆదివారం ఉదయం 9 గంటల నుండి, మధ్యాహ్నం 2గంటల వరకు ఉచితసూపర్ స్పెషాలిటీ వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ప్రభాకర్ నాయుడు తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తమ హాస్పిటల్లో నెల్లూరు "ఎనేల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్"లోని వివిధ విభాగాలకు చెందిన 5మంది వైద్య నిపుణులు, ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. 19వ తేదీ ఆదివారం నిర్వహించే ఉచిత వైద్య శిబిరంతో కలిపి 124వ ఉచిత వైద్యశిబిరం, నిర్వహిస్తున్నామన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు, వివిధ విభాగాలకు సంబంధించిన వైద్యానికి వ్యయ ప్రయాసలతో చేరుకోలేక, అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిపారు. ఈ సేవల్లో నాపరిధిలో వ్యయ, ప్రయాసలు, కష్టమైన వారికి వైద్య సహాయ సహకారం అందిస్తామన్నారు. సూపర్ స్పెషాలిటీ వైద్యంతోపాటు, ఉచిత, మందులు, భోజన సౌకర్యం, సదుపాయాలు చేస్తూ మంచి, ఆలోచన, దృక్పథంతో ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని వైద్య సేవలు అవసరమైన వారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

గాలికుంటు వ్యాధికి టీకాలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలో మూడో విడత గాలికుంటు వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గురుమయంతి ప్రారంభించి పశువులకు వ్యాక్సిన్లు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ టీకాలు పశువులకు వేయడం వల్ల గాలికుంటు వ్యాధి రాకుండా ఉండేందుకు వీలుంటుందని పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గాలికుంటు టీకా వేయడం వల్ల పశువులకు ఎటువంటి సమస్యలు రావని అపోహలు పెట్టుకోవద్దన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి : మన బడి నాడు-నేడు ఫేస్ -2 పనులను శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి షేక్ మస్తాన్ వలి పరిశీలించారు. స్థానిక ఎంపిఎస్ బిసి కాలనీ తెలుగు పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతుల వారీగా విద్యార్థుల పఠన అభ్యసన నైపుణ్య సామర్థ్యాలను పరిశీలించారు. నల్లబల్లపై విద్యార్థుల తెలుగు సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు చదవడం రాయడం తప్పనిసరిగా వచ్చే విధంగా బోధించాలని పలు సూచనలు చేశారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించి నాణ్యమైన మెటీరియల్ వాడుతూ నాణ్యతతో పనులు త్వరితగతిన పూర్తయ్యే విధంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలన్నారు. వాహనంలో వచ్చిన గుడ్లను తనిఖీ చేస్తూ ప్రతిసారి గుడ్ల క్వాలిటీ క్వాంటిటీ చెక్ చేసిన తర్వాతే గుడ్లు తీసుకోవాలన్నారు. అలాగే పాఠశాల అన్ని రికార్డులను పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తూ విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులకు మధ్యాహ్న భోజన నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు జి.నాగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగిసిన మైక్రోసాఫ్ట్ ట్రైనింగ్ క్లాసులు

ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో గత మూడు రోజులుగా విద్యార్థులకు జరుగుతున్న మైక్రోసాఫ్ట్ ట్రైనింగ్ క్లాసులు శుక్రవారంతో ముగిశాయి. కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ తల్లపనేని ఉమ మాట్లాడుతూ 'ఆల్ స్టెమ్ మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్' సహకారంతో మూడు రోజుల పాటు సెకండ్ ఇయర్ విద్యార్థులకు మైక్రో సాఫ్ట్‌వేర్‌లో శిక్షణ ఇచ్చామన్నారు. 281 మంది విద్యార్థులు ఈ శిక్షణ తరగతులలో పాల్గొన్నారని తెలిపారు. మైక్రోసాఫ్ట్ సంబంధించిన పలు సాఫ్ట్‌వేర్‌లో విద్యార్థులకు శిక్షణ ఇచ్చారని, శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పరీక్ష నిర్వహించి సర్టిఫికెట్లు ఇస్తామన్నారు. త్వరలోనే విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్, గ్రూమింగ్ స్కిల్స్, టైమ్ మేనేజ్‌మెంట్‌లో కూడా శిక్షణ ఇస్తామని తెలిపారు. కళాశాలకు వచ్చే వివిధ కంపెనీల ప్లేస్మెంట్స్ కు అవసరమైన పూర్తి శిక్షణ అందించి, విద్యార్థులకు బహుళ జాతి కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేస్తున్నామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ట్రైనర్ షేక్.షరీఫ్, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్, ప్లేస్ మెంట్ ఆఫీసర్ గొల్లపాటి కొండపనాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాసిలి గ్రామంలో పొలంబడి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని వాసిలి గ్రామంలో డాక్టర్ వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. వాసిలి గ్రామంలో వరి పొలాల మధ్య జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ.దేవసేనమ్మ వరి సాగులో శత్రు, మిత్ర పురుగుల ఆవశ్యకతను పురుగుమందుల పిచికారి ఖర్చు తగ్గించుకునే విధానాలను రైతులకు క్షేత్రస్థాయిలో తెలియజేశారు. ప్రస్తుతం ఆశిస్తున్న పురుగులు తెగుళ్లపై రైతులకు అవగాహన నివారణ పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి కె.కిషోర్ బాబు పొలంబడి ముఖ్య ఉద్దేశం వరి సాగులో రైతులు ఆచరించాల్సిన మెలైన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. కార్యక్రమంలో వాసిలి వివిఎ, ఈశ్వర్, పొలంబడి రైతులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎంజిఎసిలో రక్త నిర్ధారణ పరీక్షలు

ప్రజాశక్తి-ఉదయగిరి : 27న ఉదయగిరి వ్యవసాయ కళాశాలలో మెగా రక్తదాన శిబిరానికి రక్త నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మేకపాటి గౌతంరెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాల ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు సంయుక్తంగా పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంజిఎసిలో విద్యార్థులకు రక్త నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 27న మెగా రక్తదాన శిబిరం 28వ తేదీన ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నట్లు కళాశాల డీన్ జి.కరుణాసాగర్, మెరిట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మనోజ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. రక్తదానం చేసే ఔత్సాహికులు, విద్యార్థులు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు. అలాగే ఇండియన్ డాక్టర్ సొసైటీ ఉదయగిరి బ్రాంచ్ చైర్మన్ షేక్.గాజుల ఫారుక్ అలీ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, విద్యార్థులందరూ రక్తదానం అలవర్చుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మేకపాటి గౌతమ్‌రెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాల మెరిట్ ఇంజనీరింగ్ కళాశాలలోని 172 మంది విద్యార్థులకు రక్తగ్రూపుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాల అధ్యాపకులు ఆచార్య డాక్టర్ బి.గోపిక్రిష్ణ, డాక్టర్ మిట్ట కృష్ణతేజ, టెక్నీషియను రాఫ్, నబీల్, షఫీ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్వా రైతులకు అవగాహన

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని మైపాడు పట్టపుపాలెంలో ఎంపేడ ఆధ్వర్యంలో శుక్రవారం ఆక్వా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆక్వా రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపేడ జాయింట్ డైరెక్టర్ జైలాల్ విచ్చేసి రైతుని ఉద్దేశించి ప్రసంగించారు. రొయ్యల సాగులో ఉత్తమ ఫలితాలను పొందేందుకు రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల ఆక్వా రైతులు హాజరయ్యారు. జెడ్పి వైస్ చైర్మన్ శ్రీకరికల జయలక్ష్మి, స్థానిక ఎంపిటిసి రమణయ్య, ఎంపేడ డిప్యూటీ డైరెక్టర్ శివరావు, అసిస్టెంట్ డైరెక్టర్ రామ్, అరిక్ అరుణ, ఫీల్డ్ టెక్నికల్ ఆఫీసర్ వినోద్, నాక్వాఫీల్డ్ ఆఫీసర్ రవీంద్ర పాల్గొన్నారు.

వాహనాలు వేలం

ప్రజాశక్తి-సంగం : పోలీస్ స్టేషన్‌లో వివిధ కేసులలో పట్టుబడిన 11 వాహనాలకు గానూ 9 వాహనాలకు శుక్రవారం సెబ్ డిఎస్‌పి కృష్ణ కిషోర్ రెడ్డి, సిఐ రవి నాయక్, ఎస్‌ఐ నాగార్జున రెడ్డి వేలం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఈవేలంలో పాల్గొన్నారు. దరావత్తు చెల్లించి బైక్‌లతో పాటు ఇతర వాహనాలను వేలంలో దక్కించుకున్నారు. 9 వాహనాలకు ప్రభుత్వ నిర్ణయించిన ధర రూ.1,91,000 గానూ 2లక్ష 48వేల 640 రూపాయలు ఆదాయం వచ్చిందన్నారు.

19న మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 19న మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఉదయం 11గంటలకు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంపిడిఓ మస్తాన్ ఖాన్ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో అభివృద్ధి కార్యక్రమాలు, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య, గ్రామీణ నీటిసరఫరా, పారిశుధ్యం, ఎంజిఎన్ఆర్ఇజిఎస్, వ్యవసాయశాఖపై సమీక్ష సమావేశం ఉంటుందన్నారు. కనుక మండల పరిషత్ సభ్యులు, మండల అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు.

22 నుంచి మహాలక్ష్మమ్మ ఉత్సవాలు

ప్రజాశక్తి - కావలి : కావలి పట్టణంలోని ముసునూరు మహాలక్ష్మమ్మ ఉత్సవాలు 22వ తేదీ నుంచి 23 వరకు అత్యంత వైభవోపేతంగా జరుగుతాయని అమ్మవారి ఉత్సవకమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మహాలక్ష్మమ్మగుడి ఎదుట విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నుండి కేలెరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఉత్సవాల ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో మహలక్ష్మమ్మ ఆలయకమిటీ సభ్యులు, ప్రభుత్వ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేత

ప్రజాశక్తి-కావలి

టి.వి.ఎస్. మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని జనతాపేట వద్ద ఉన్న బి.సి. బాలుర హాస్టల్స్‌లో శుక్రవారం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు యు.టి.ఎఫ్. వారు తయారు చేసిన ఎస్.ఎస్.సి. మెటీరియల్‌ను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా టి.వి.ఎస్. ట్రస్ట్ చైర్మన్ తోట. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన తండ్రి తోట.వెంకటశేషయ్య జ్ఞాపకార్థం ఈ ట్రస్టును 2019 నవంబర్లో నెలకొల్పినటుల తెలిపారు. అప్పటినుండి నిరంతరంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ, ముఖ్యంగా కోవిడ్-19 విపత్కర పరిస్థితుల్లో పేద మహిళలకు ఉపాధి నిమిత్తమై ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమం చేశామన్నారు. కోవిడ్ పరిస్థితుల్లో సామాజికదూరం పాటించడం కోసం ఉచిత గొడుగుల పంపిణీ కార్యక్ర మం చేశామన్నారు. వలస కార్మికులకు భోజన సదుపాయాలు, కోవిడ్ పరిస్థితుల్లో నిరంతరము శ్రమిస్తున్న పోలీసు వారికి ఉచిత భోజన ప్యాకెట్లు అందజేశామన్నారు. కావలి పట్టణంలో కోవిడ్-పరిస్థితి వల్ల దెబ్బతిన్న పేద ప్రజలకు ప్రొవిజన్స్ పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. మాస్కులు, గ్లౌజులు, శానిటైజర్లు మొదలైనవి పంపిణీ చేస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగించినట్లు తెలియజేశారు. అదే విధంగా రాబోయే 16 రోజుల్లో విద్యార్థులందరూ టెన్త్ క్లాస్ పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమవుతున్నందున ఈ ఎస్.ఎస్.సి. మెటీరియల్‌లో ఒక్కొక్క సబ్జెక్టుకి జవాబులతో కూడిన మూడు మోడల్ పేపర్లు ఉంటాయన్నారు. ఈ మూడు పేపర్లను క్షుణ్ణంగా ప్రాక్టీస్ చేస్తే అందరు విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు అవడానికి అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో బాలుర బి.సి.హాస్టల్స్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అడపాల.సాల్మన్‌రాజు ప్రియ, బండికోటి. చలపతిరావు, ట్రస్ట్ కోశాధికారి వేములపాటి.మాధవ, హ్యాపి స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్.ఘనీ భాషా, ప్రముఖ సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి, ట్రస్ట్ సభ్యులు పర్వతరెడ్డి.వెంకటనాగ సుధాకరరావు, పరుసు. ఏసుదాసు, సి. హెచ్.బ్రహ్మయ్య, అమిరిశెట్టి. హజరత్తయ్య, శ్రీకాంత్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



పది విద్యార్థులు ప్యాడ్‌లు అందజేస్తున్న దృశ్యం

క్రీడలతో మానసికోల్లాసం

ప్రజాశక్తి-కావలి : క్రీడలు వ్యక్తికి మానసిక ఉల్లాసాన్ని కలిగించడంతో పాటు శారీరక ధ్రుడత్వాన్ని పెంచుతాయని కావలి పట్టణ డిఎస్‌పి వెంకటరమణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్ర స్థాయి ఇంటర్ డిస్ట్రిక్ట్ 7వ జూనియర్ బాలుర, బాలికల బాల్ బాడ్మింటన్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనసు పెట్టి ఆడితేనే దేశం గర్వించదగ్గ క్రీడకారులుగ ఎదగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ ప్రెసిడెంట్ విజయ శంకర్రెడ్డి మాట్లాడుతూ 17, 18, 19 తేదీలలో 2022-23 సంవత్సరానికి గానూ జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలను కావలి డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వరిస్తునామన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలు నుండి విచ్చేసిన బాల బాలికలకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నిర్వహణకు సహకరించి అవకాశం కల్పించిన డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి. సుధీర్ నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి. సుదీర్ నాయుడు మాట్లాడుతూ ఈ రాష్ట్రస్థాయి జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలను తమ కళాశాలలో నిర్వహిచడం హర్షిచదగిన విషయమని తెలియజేశారు. సహకారం అందించిన పి.మురళి నేషనల్ ప్లేయర్స్‌కు అభినందనలు తెలియజేశారు. ఎపి బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ ఆర్.వెంకటరావు, ఎఎంసి చైర్మన్ ఎస్.ప్రసాద్‌యాదవ్, రూరల్ సిఐ ఎం.రాజేష్, బి.ఆదినారాయణ, ట్రెజరర్, ఎ.కొండమ్మ (ఎంపిపి) కావలి, జిల్లా నాయకులు పందిటి కామరాజు, అల్లూరు జెడ్‌పిటిసి, ఎంపిపి, యు.మురళి క్రిష్ణ, రిటైర్డ్ చైర్మన్ నెల్లూరు బ్యాడ్మింటన్ అసోసియేషన్, ప్రవీణ్‌కుమార్, ప్రెసిడెంట్ నెల్లూరు బాల్ బాడ్మింటన్ అసోసియేషన్, పి.మురళి, నేషనల్ ప్లేయర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.రావు, కళాశాల పరిపాలన అధికారి జి.రమేష్‌బాబు పాల్గొన్నారు.



పలుచోట్ల టిడిపి నాయకుల సంబరాలు

ఎంఎల్‌సి కౌంటింగ్ ప్రక్రియలో టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గెలుపు ఖాయమవడంతో బస్టాండ్, దర్గా సెంటర్లో శుక్రవారం బాణాసంచా కాల్చి టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు అబ్బూరి రమేష్ నాయుడు, మాజీ వైస్ ఎంపిపి దేవరాల హజరతయ్య, మాజీ సర్పంచ్ ఖాజామియా, మాజీ ఎంపిటీసీ షేక్. ఖాదర్ బాషా, మాజీ ఎఎంసి డైరెక్టర్ వాకిచర్ల బాబు, బిట్-2 ఎంపిటిసి భర్త షేక్ అఫ్జల్, పోనుగోడు సర్పంచ్ గంగవరపు పద్మయ్య, మాజీ సర్పంచ్ సందాని బాషా పాల్గొన్నారు.



ప్రజాశక్తి-మర్రిపాడు : తూర్పు రాయలసీమ పట్టభద్రుల టిడిపి ఎంఎల్‌సి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ భారీ ఆధిక్యం దిశగా దూసుకుపోతుండడంతో టిడిపి శ్రేణులు బస్టాండ్ సెంటర్‌లో బాణసంచా కాల్చి స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి పాలుచేసి ప్రజలను పట్టించుకోకుండా రాక్షస పాలన సాగిస్తుందని విమర్శించారు. వైసిపి అధికారంలో ఉండడంతో ఎన్ని అక్రమాలకు పాల్పడ్డారో చేసి చూపించారని తెలిపారు. కానీ పట్టభద్రుల మనస్సు మార్చలేక పోయారన్నారు. పట్టభద్రుల ఎంఎల్‌సి స్థానాలలో వైసిపికి గట్టి దెబ్బ తగిలిందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కర్రావుల శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు మాడుపూరు చంద్రబాబు నాయుడు, ఎలగాల వెంకటేశ్వర్లు, మధుసూదన్ రెడ్డి, శాఖాపురం సురేష్, తమటం గురువారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : రాష్ట్రంలో వైసిపి పతనం ఎంఎల్‌సి ఎన్నికల ఫలితాలతో మొదలైందని మండల టిడిపి కన్వీనర్ కప్ప ప్రభాకర్‌రాజు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తూర్పు రాయలసీమ పట్టభద్రుల టిడిపి ఎంఎల్‌సి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ విజయం రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి గెలుపునకు మార్గమని ఈ గెలుపుతో వైసిపిపై రాష్ట్రంలో ఎంత పెద్ద ఎత్తున వ్యతిరేకత ఉందో అర్థమవుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జాబ్ క్యాలెండర్, ఉద్యోగాలంటూ ప్రకటనలతో సరిపెట్టుకొని నిరుద్యోగులను నిలువునా మోసం చేసి ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి డబ్బు ప్రవాహం కురిపించినా పట్టభద్రులు వైసిపిపై ఉన్న వ్యతిరేకతను ఓటు రూపంలో చూపించారన్నారు. ఇదే తరహాలో రాబోయే ఎన్నికలలో టిడిపి నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును, శాసనసభ్యుడుగా బొల్లినేని రామారావును అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. ఇప్పటికే వైసిపి అసమర్థ పాలనపై ప్రజలు విసిగిపోయారని ఇక రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా వైసిపి పతనం కనిపిస్తూ ఉంటుందన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం



ప్రజాశక్తి-వరికుంటపాడు : రానున్న 2024 ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రానుందని ప్రస్తుతం జరిగిన పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో కంచర్ల శ్రీకాంత్ గెలుపే ఇందుకు నిదర్శనమని టిడిపి మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ రావు అన్నారు. మండల కేంద్రమైన వరుకుంటపాడులోని జాతీయ రహదారిపై టిడిపి నాయకులు ఎంఎల్‌సి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గెలిచిన సందర్భంగా బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చదువుకున్న యువత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో రుజువు చేశారని సూచించారు. యువత టిడిపికి అండగా నిలిచి గెలుపునకు శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు పావులూరి రవీంద్రబాబు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్, తెలుగు యువత అధ్యక్షులు లక్ష్మీనారాయణ, పోకా మహేష్, రావెళ్ల గోపికృష్ణ, ఆరికొండ వెంకటరత్నం, తెలగొర్ల వెంగటయ్య, పొద మాధవరావు, నల్లగొర్ల వెంగళరావు , తాతపూడి లాబాన్, కొనిగిపోగు వెంగయ్య, రాయవరపు కొండలరావు, గుర్రం గోపి, కామేపల్లి శ్రీనివాసులు, వేమూరి మధు, వేమూరి చిన్న, నందిపాటి ఆరోన్, మారినేని మాధవరావు, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండల కేంద్రం స్థానిక డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సర్కిల్ వద్ద శుక్రవారం టిడిపి నేతలు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. పట్టభద్రుల



ఓట్లతో విజయం సాధించిన టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌కు మద్దతుగా ర్యాలీ చేపట్టి హర్షం వ్యక్తం చేశారు. వాటర్ ట్యాంక్ సెంటర్ వద్ద భారీ ఎత్తున బాణాసంచా పేల్చి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బండి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ వైసిపి పతనం మొదలైందని వెల్లడించారు. అలాగే సైకో పోవాలి సైకిల్ రావాలంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పట్టభద్రులు హుందాగా నడుచుకొని వైసిపికి బుద్ధి చెప్పారన్నారు. కార్యక్రమంలో అరగల రమణయ్య, బుల్లా కష్ణారెడ్డి, కట్టా నవీన్, షేక్ నజీర్ బాషా తదితరులు ఉన్నారు.



ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌చౌదరి గెలుపు ఖాయం అవుతుందనే ఆనందంతో ఆత్మకూరు పట్టణంలోని బి.ఎస్.ఆర్ సెంటర్ ప్రాంగణంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి ఆనందం వ్యక్తం పరిచారు. డీజే పాటలతో నాయకులు డ్యాన్స్ చేసి వెళ్లబుచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టిడిపి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావ పెంచలరావు, నెల్లూరు పార్లమెంటరీ అధికార ప్రతినిధి చంద్రా వెంకట సుబ్బానాయుడు, కౌన్సిలర్ గౌస్ బాషా, పచ్చ వెంగయ్య, వల్లూరు వెంకటరమణారెడ్డి, పల్లవోలు జయరాజ్, మైనారిటీ నాయకులు షేక్ మీరా మొహిద్దీన్, దాసరి మధుసూదన్, చెరుకూరు తిరుపతి నాయుడు, చెరుకూరు వెంకటేశ్వర్లు నాయుడు, కొండా ఓంకార్, పుట్టుపల్లి రహమతుల్లా, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : తూర్పు రాయలసీమ శాసనమండలి టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గెలుపు అత్యధిక మెజారిటీతో ఖరారు అవుతున్న శుభసందర్భంగా ఆత్మకూరు బిఎస్‌ఆర్ సెంటర్ ప్రాంగణంలో నాయకులు భారీ ఎత్తున బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పులిమి శైలజా రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు సుంకర పెంచలయ్య చౌదరి, కేత విజయభాస్కర్ రెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, షబ్బీర్, తోడేటి వెంకటయ్య, తదితరులున్నారు.



ప్రజాశక్తి-బిట్రగుంట : తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ఎన్నికల్లో టిడిపి బలపరిచిన కంచర్ల శ్రీకాంత్ గెలుపుతో బోగోలు మండలంలోని పార్టీ కార్యాలయంలో కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పార్టీ కార్యాలయం నుండి బోగోల్ బజార్ వరకు ర్యాలీగా వెళ్లి టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు నిలబెట్టిన అభ్యర్థికి కంచర్ల శ్రీకాంత్‌కు గ్రాడ్యుయేట్ ఓటర్లు భారీ మెజార్టీ అందించడం చాలా ఆనందంగా ఉందని, వైసిపి దొంగ ఓట్లను చేర్చినా నిజాయితీయే గెలిచిందని, వైసిపి ప్రభుత్వానికి ప్రజలు చెప్పిన ఒక గుణపాఠమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంట్రా రఘురాం నాయుడు, ఎల్ సుధీర్‌బాబు, శ్రీధర్, వెంకటేశ్వర్ రెడ్డి, బోగోలు మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ అత్యంత మెజారిటీతో గెలవబోతున్న శుభ సందర్భంలో శుక్రవారం విజయోత్సవాలు సంగం బస్టాండ్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్ యాదవ్, జిల్లా మాజీ కార్యదర్శి బాణా శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి జడపల్లి దయాకర్ గౌడ్, సంఘ మండల ప్రధాన కార్యదర్శి షేక్.బాబు, ఆత్మకూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కొర్రపాటి మంజుల, సంఘం మండల ఐటీడీపీ కోఆర్డినేటర్ గువ్వాడి చంద్రశేఖర్, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మెట్టు విజయకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఇందుకూరుపేట : తూర్పు రాయలసీమ ఎంఎల్‌సి అభ్యర్థి విజయోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ పొన్నబోయిన చెంచుకిషోర్ ఆధ్వర్యంలో శుక్రవారం పొన్నూరు గ్రామంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు ఓటు వేసి గెలిపించిన పట్టభద్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఉదయగిరి : వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయానికి తొలిమెట్టుగా ఈ ఎంఎల్‌సి ఎన్నికల ఫలితాలు అని టిడిపి రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ పి.చెంచల బాబు మండల టిడిపి నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తిరుగులేని విజయం సాధిస్తోందని, కంచర్ల శ్రీకాంత్ భారీ మెజార్టీతో గెలుపొందారన్నారు. వైసిపి నాయకులు ఎన్ని డ్రామాలు వేసినా ఉత్తరాంధ్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. టిడిపి మండల కన్వీనర్ చింతన బోయాన బయన్న కంచర్ల శ్రీకాంత్ విజయానికి చెంగమ్మ దేవత మొక్కును తీర్చుకొన్నారు. ముందుగా తెలుగుదేశం పార్టీ విజయం కోసం నియోజకవర్గంలో కష్టపడిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు తన శుభాభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు బజ్జా నరసింహులు, మాజీ మండల వెంకటస్వామి, ఓబుల్ రెడ్డి, నరసింహులు, ఖాన్ సా, శివకృష్ణ, రామ్మోహన్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కమ్యూనికేషన్ స్కిల్స్‌పై శిక్షణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా మూడు రోజుల పాటు విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి, కమ్యూనికేషన్ స్కిల్స్ పై శిక్షణ అందజేశారు. పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో వర్క్‌వర్స్ వారి సహకారంతో 21వ సెంచరీ బూట్ క్యాంపు ద్వారా శుక్రవారం విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. విద్యార్థులకు చదువుల అనంతరం ఉద్యోగ అవకాశాలు ఏ విధంగా సాధించాలి, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూలకు ఏ విధంగా సన్నద్ధమవ్వాలి అనే అంశాలపై వారికి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అగ్రిటెక్, ఫిన్‌టెక్, ఎడ్‌టెక్ వంటి కంపెనీలకు సంబంధించిన వివరాలను వారికి అందచేసి కంపెనీల గురించి తెలియజేశారు. కంపెనీలలో ఏ విధంగా ఉద్యోగ విధులు నిర్వహిస్తారనే విషయాలపై విద్యార్థులకు రియల్ టైం శిక్షణ అందజేశారు. ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా ఇలాంటి శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేసిన ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డికి, వర్క్‌వర్క్స్ ప్రతినిధులకు, మాజీమంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి కుమార్తె మేకపాటి అన్యన్య రెడ్డిలకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.



విధులు సక్రమంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండల పరిధిలోని విధులు నిర్వహించే వైద్య ఆరోగ్య సిబ్బంది తమవంతు బాధ్యతగా వ్యవహరించాలని వైద్య అధికారిని కరిష్మా అన్నారు. శుక్రవారం విరువూరు ఎస్‌సి కాలనీ ఎలిమెంటరీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తమ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను తెలుసుకొని వైద్య సేవలు అందించాలన్నారు. లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే నిష్పక్షపాతంగా ఇంటింటి సర్వే చేపట్టి నివేదికను వైద్యశాలలో అందజేయాలన్నారు. ప్రజలు కూడా వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యలను కాపాడుకోవాలని తెలిపారు. విధుల్లో ఎలాంటి నిర్లక్ష్య వైఖరి అవలంభించిన చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం నివాసాలను సైతం సందర్శించి ప్రస్తుత సీజన్లో సంబంధించి వ్యాధుల నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ రాజశేఖర్, ఎఎన్ఎం సరస్వతి, ఉపాధ్యాయురాలు నాగలక్ష్మి, ఆశ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

19న రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం గంగపట్నంలో జరిగే మెగా రక్తదాన శిబిరాన్ని యువతీ యువకులందరూ స్వచ్ఛందంగా పాల్గొని ఈ విజయవంతం చేయాలని జిల్లా పవన్ కళ్యాణ్ యువత అధ్యక్షులు గుడి హరికుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం గంగపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెగా అభిమానుల అండదండలతో గతంలో కూడా రక్తదాన శిబిరాలతో పాటు అనేక సేవాకార్యక్రమాలు కూడా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఆదివారం జరగబోయే మెగా రక్తదాన శిబిరాన్ని కూడా జన సైనికుల చోరువతో జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుండాల మాధవరెడ్డి, మారుతిరెడ్డి, ఎస్.కె.అశ్వక్, చెముకుల సుమన్ యాదవ్, ఎస్.కె ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.